https://vijayamdaily.com
# విజయం
పేజీలు : 7
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం / సెప్టెంబర్ 27 / 2022
https://vijayamdaily.com







# చాకలి ఐలమ్మ యాదిలో...

- ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు
- ఆమె మనందరికి స్ఫూర్తి అన్న ప్రతినిధులు

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచి ఐక్య ఉద్యమానికి నాంధి పలికిన వీరనారి చిట్యాల ఐలమ్మ(చాకలి ఐలమ్మ) జయంతి వేడుకలను ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆమెను యాది చేసుకున్నారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. దేశానికి అందించిన సేవలను పలువురు కొనియాడారు. మంత్రి, ఎంపీలతో పాటు కలెక్టర్, సీపీ, అధికారులు, ప్రజాప్రతినిధులు చాకలి ఐలమ్మకు నివాల్లు అర్పించారు. ఆమె మనందరికి స్పూర్తి అని, ఆమెను ఆదర్శంగా తీసుకుని మహిళలందరు చైతన్యవంతులు కావాలని, అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.

**తెలంగాణ బహుజన వర్గాల స్ఫూర్తి దాత ఐలమ్మ : మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చిట్యాల (చాకలి) ఐలమ్మ జయంతి (సెప్టెంబర్ 26) సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆమె ప్రజాస్వామిక పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఐలమ్మ తెలంగాణ బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాతగా పేర్కొన్నారు. బందూకు చేతబట్టి దొరల గుండెల్లో సింహ స్వప్నమై గర్జించి సాయుధ పోరాటాన్ని నడిపిన వనిత అన్నారు. రజాకార్లను ఎదిరించి ఎందరో రైతులను పోరాటబాట పట్టించిన

- మిగతా 2లో

### నేడు ట్యాంక్ బండ్‌పై కొండా లక్ష్మణ్ బాపూజీ
# విగ్రహా ఆవిష్కరణ

- హాజరుకానున్న మంత్రి పువ్వాడ, ఎంపీలు నామా, గాయత్రి, ఎమ్మెల్యేలు
- జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన పార్టీ నాయకులు

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):** ఖమ్మం నగరంలోనే బెస్ట్ పర్యటక ప్రాంతంగా విరాజిల్లుతున్న లకారం ట్యాంక్ బండ్ వద్ద అచార్య తెలంగాణ బాపూజీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, ఆయన జయంతి సందర్భంగా మంగళవారం విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అవిష్కరించనున్నారు. ఆయన గుర్తుగా



లకారం ట్యాంక్ బండ్ వద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని గతంలోనే మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీలు నామా నాగేశ్వరరావు, గాయత్రి రవి, ఎమ్మెల్సీ తాతామధుసూదన్, ఎమ్మెల్యే, ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడాచైర్మన్ బచ్చు విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, సీపీ విష్ణు.ఎస్ వారియర్, నగర కమీషనర్ అదర్శ్ సురబీ, అసిస్టెంట్ కమీషనర్ మల్లేశ్వరి హాజరై విగ్రహాన్ని అవిష్కరించనున్నారు.

**కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**

ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ పై కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని,

- మిగతా 2లో




### ఆర్టీసీని ఆదాయం వైపు
# తీసుకెళ్దాం

- దేశంలో బెస్ట్ ఆర్టీసీగా నిలబడేందుకు ప్రయత్నం చేద్దాం
- అధికారులకు సూచించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- రవాణాశాఖ ఆపీసులో మంత్రి పువ్వాడకు ఘన సన్మానం
- రవాణా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పువ్వాడ..

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):** తెలంగాణ ఆర్టీసీ ప్రజలకు ప్రస్తుతం మెరుగైన సేవలను అందించడంలో ముందున్నదని, రాబోయే రోజుల్లో మరింతగా సేవలను పెంచి ప్రజలకు సౌకర్యార్థం

- మిగతా 2లో



### జీవో 59ను త్వరగా
# అమలు చేయండి

**వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు కలెక్టర్ ఆదేశం**


**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):** ప్రభుత్వ ఉత్తర్వులు 59 అమలుకు చేపడుతున్న సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లతో 59 జీవో అమలు, ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు ప్రభుత్వ ఉత్తర్వులపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. ఉత్తర్వులలోని మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రజలు లబ్ది పొందేలా చూడాలన్నారు. ధరణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మిస్సింగ్ సర్వే నెంబర్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం

- మిగతా 2లో

# ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం

- వీరనారి ఐలమ్మకు ఎంపీ నామ నివాళి
- టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు

**ఖమ్మం, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):** సామాన్యుల కోసం పెత్తందారీ వ్యవస్థపై సమరశంఖం పూరించిన వీర నారి చిట్యాల ఐలమ్మ అని టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కొనియాడారు. ఐలమ్మ 127వ జయంతి సందర్భంగా నామ సోమవారం ఆమెకు ఘనంగా నివాళులు అర్పించి, ఆమె త్యాగ నిరతిని ప్రశంసించారు. పేద ప్రజల ను కాపాడేందుకు ఆమె చేసిన పోరాటాల ను చరిత్ర ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుందని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం , వారి ఆత్మ గౌరవం నిలబెట్టేందుకు ఆమె చేసిన పోరాటం అజరామమం అని పేర్కొన్నారు. ఆమె ఉద్యమ స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శ మన్నారు. ఐలమ్మ చేసిన త్యాగాలను భవిష్యత్ తరాలకు చైతన్య దీపికగా చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. ఐలమ్మ జీవిత ఘట్టాలను , చరిత్రను విద్యార్థులకు పాఠ్యంశంగా రూపొందించాలని నిర్ణయించడం సీఎం కేసీఆర్ ఔదార్యానికి నిదర్శనమని నామ స్పష్టం చేశారు.



**చాకలి ఐలమ్మకు నివాళ్లు అర్పించిన బీజేపీ నాయకులు**

ఖమ్మం నగరంలోని ధర్నా చౌక వద్ద గల చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాంతి కుమార్

- మిగతా 2లో



# ఆర్టీసీని ఆదాయం వైపు తీసుకెళ్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఉపయోగించడంతో పాటు మంచి ఆధాయాన్ని కూడా తెప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. అందరం కష్టపడి పనిచేస్తే భారత దేశంలోనే తెలంగాణ ఆర్టీసీ నెంబర్ వన్ పోజీషన్‌లో ఉంటుం దన్నారు. హైదరాబాద్, ఖైరతాబాద్‌లోని రవాణా శాఖ సమావేశ మందిరంలో రవాణా శాఖ, ఆర్టీసీ ఉన్నతాధికారులతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం ఉదయం అధికారులతో సమావేశమైన మంత్రి పువ్వాడ పలు శాఖాపరమైన అంశాలపై చర్చించారు. రవాణా శాఖలో అందిస్తున్న పౌర సేవలు, ఆన్లైన్ సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేవలను మరింత విస్తృతం చెయ్యాలని, మరి కొన్ని సేవలను ఆన్లైన్ ద్వారా అందించేందుకు సాధ్యమయ్యే అవకాశాలను పరిశీలించాలని అదేశించారు. ఆర్టీసీలో ప్రస్తుత బస్సులతో పాటు ఈవీ బస్సులు, దినసరి ఆదాయం తదితర అంశాలపై చర్చించారు. అనంతరం రవాణా శాఖ మంత్రి గా మూడేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్టీసీ ఎండి సజ్జనార్, ఇతర ఉన్నతాధికారులు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

**టీమిండియాకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి**

హైదరాబాద్ లో జరిగిన మూడవ టీ-20 మ్యాచ్ లో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించి (2-1) సిరీస్ కైవసం చేసుకున్న టీమిండియా క్రికెట్ టీమ్ కు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ వేదికగా జరిగిన అంతర్జాతీయ క్రికెట్ లో, భారత్ ఘన విజయం సాధించడం పట్ల మంత్రి అజయ్ హర్షం వ్యక్తం చేశారు.

ఉత్కంఠభరితంగా సాగిన ఆటలో,క్రీడా స్పూర్తి ని ప్రదర్శిస్తూ క్రికెట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపిన ఇరు జట్ల క్రీడాకారులను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అభినందించారు.

# చాకలి ఐలమ్మ యాదిలో...

(మొదటి పేజీ తరువాయి)

వీరనారి చాకలి ఐలమ్మ అని దున్నేవాడిదే భూమి అని ధైర్యాన్ని నింపి ప్రాణాలను ఫణంగా పెట్టి నిలిచిన తెలంగాణ నిప్పుకణం చాకలి ఐలమ్మ అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు.

**చాకలి ఐలమ్మకు కలెక్టర్, సీపీ ఘన నివాళ్లు**

వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం వీరనారి చాకలి ఐలమ్మ 127వ జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక ధర్నా చౌక్ లో గల వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి కలెక్టర్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్‌తో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు



లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్పూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణా కే ఆమె లీడర్ అని స్త్రీ, పురుష సమానత్వం కోసం, రైతుల కోసం, అన్ని వర్గాల హితం కోసం ఐలమ్మ పోరాడారని, వారి జీవితం నుండి ప్రతి ఒక్కరూ ప్రేరణ పొందాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, స్థానిక కార్పొరేటర్ జార్జ్ క్లైమెట్, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా రజక సంఘం సీనియర్ నాయకులు జక్కుల లక్ష్మయ్య, జక్కుల వెంకటరమణ, ఎస్సి సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుపాకుల యలగొండ స్వామి, బిసి సెల్ అధ్యక్షులు మేకల సుగుణారావు, జాతీయ బిసి సంఘం జిల్లా నాయకులు పిండిప్రోలు రామ్మూర్తి, నగర కన్వీనర్ కనతాల నర్సింహారావు, ఎస్సి సాధన సమితి జిల్లా అధ్యక్షులు దుంపటి నగేష్, టౌన్ నాయకులు గడ్డం ఉపేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఐలమ్మ పోరాట స్పూర్తి ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాయిధ పోరాటం చేసిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. నిజాం నిరంకుశత్వాన్ని రజాకారుల ఆగడాలకు వ్యతిరేకంగా గన్ను పట్టి అడ్డుకున్న ధీరవనిత అని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు రుద్ర ప్రదీప్, నున్న రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మంద సరస్వతి, గుగులత్ నాగేశ్వరరావు, గుతా వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి విజయ రెడ్డి, ఖమ్మం అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు రజిని రెడ్డి, వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డికొండ శ్యామ్, సుగుణ, జంపా తదితరులు పాల్గొన్నారు.

# జీవో 59ను త్వరగా అమలు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

చేయాలన్నారు. దరఖాస్తుదారులకు ఏ మాడ్యూల్ లో దరఖాస్తు చేయాలో సూచించాలన్నారు. వినతుల రిజిస్టర్ నిర్వహించాలని, నమోదులు చేసి, వాటి పరిస్థితి విషయమై ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, ప్రతివారం వినతుల రిజిస్టర్ పై సమీక్ష చేయాలని అన్నారు. అన్ని మాడ్యూల్స్ లోని పెండింగ్ దరఖాస్తులపై చర్యలు చేపట్టి, వారంలోగా పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధు సూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాము, కలెక్టరేట్ సూపరిం టెండెంట్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ట్యాంక్ బండ్‌పై కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పద్మశాలి సంఘం నాయకులు, కార్పోరేటర్ కమర్తపు మురళీ తెలిపారు. సోమవారం ఖమ్మం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు.. లకారం ట్యాంక్బండ్ పై కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చే ప్రారంభోత్సవం జరుగుతుందని అన్నారు . వీరితో పాటు విశిష్ట అతిధులుగా యం.ఎల్.సి.,రాష్ట్ర రైతుబంధు సమితి చైర్మన్ పల్లా రాజేశ్వరరెడ్డి, శాసనమండలి సభ్యులు తాతా మధుసూధన్ రావు, పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పి చైర్ పర్సన్ లింగాల కమల్ రాజు, డి.సి.సి.బి. చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిప్యూటి మేయర్ షేక్ ఫాతిమా జోహరా లు పాల్గొంటున్నారని తెలిపారు. ఆచార్య శ్రీ లక్ష్మణ్ బాపూజి 1915 సెప్టెంబర్ 27న ప్రస్తుత కొమరంభీమ్ జిల్లా, వాంకిడి గ్రామంలో జన్మించారని, వారు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. యుక్త వయస్సులో నిజాం నిరంకుశ పాలనపై వ్యతిరేకంగా పోరాడారని, న్యాయవాదిగా పలు కేసులను వాదించి జయించారని తెలిపారు. 1941 కుమారి శకుంతల దేవిని వివాహమాడిన ఆయన ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు. వీరు 1952 లో ఆసిఫాబాదు నుండి 1957 లో చిన్న కొండూరు,1967,1972 భువనగిరి నుండి శాసన సభ్యులుగా ఎన్నికై ఉపసభాపతి గాను, మంత్రిగా పనిచేసి అందరి మన్ననలు పొందారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అహర్నిశలు పోరాడుతూ తన మంత్రి పదవిని 1969 లో వదిలిపెట్టారని, చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమలకు తోడ్పాటు అందించారని అన్నారు. అఖిల భారత పద్మాశాలి సంఘం అధ్యక్షులు సేవలందించారని, తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ 2012 సెప్టెంబర్ 21న తుదిశ్వాస విడిచారని తెలిపారు. అలాంటి మహనీయుని విగ్రహావిష్కరణకు అందరూ హాజరై ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం నాయకులు కమర్తపు మురళి, చిలకమర్రి శ్రీనివాసబాబు, బొమ్మా రాజేశ్వరరావు, జెల్లా లక్ష్మినారాయణ, పెండెం జనార్ధన్, దేవరశెట్టి సత్యనారాయణ, రచ్చ శ్రీనివాస్, పారుపల్లి సత్యనారాయణ, బండారు శ్రీనివాస్, చందా వీరభద్రం, దుస్సా సత్యనారాయణ, పిల్లలమర్రి కొండలరావు, గడ్డం సునిత, ఇంజమూరి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

**కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్పూర్తిదాయకం : మంత్రి పువ్వాడ అజయ్**

భారత స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ రైతాంగ పోరాటం, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ( సెప్టెంబర్ 27) సందర్భంగా ఆయనను మంత్రి అజయ్ స్మరించుకున్నారు. తెలంగాణ తొలితరం పోరాటయోధుడని, ఆఖరి శ్వాస వరకు తెలంగాణకై పారాడిన కొండా లక్షణ్ బాపూజీ స్మరించుకోవడమంటే తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేసుకోవడమేనని చెప్పారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత గొప్ప నాయకులను, గొప్ప వ్యక్తులను వారి త్యాగాలను స్మరించుకోవాలని, వారి జయంతులను సీఎం కేసిఆర్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని మంత్రి అజయ్ తెలిపారు. పీడిత ప్రజల విముక్తి కోసం బహుముఖ పోరాటం చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నేటి తరం యువతకు ఆదర్శమన్నారు. ప్రజల పట్ల నిబద్ధత, కార్యదక్షతతో, నిజాయితీగా రాజకీయాల్లో రాణించారని, హుందాగా వ్యవహరించారని, నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయులని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కొనియాడారు.

VTV Vijayam TV

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు

ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టీవి తెలుగు న్యూస్ చానల్





# సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, ప్రతీక చాకలి ఐలమ్మ

**ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం కావాలి**

**రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, సెప్టెంబర్ 26 (విజయం న్యూస్):** పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక భూ పోరాటాలు, పేద ప్రజల సమస్యల పై అలుపెరగని పోరాటం చేసిన దీరవనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర ప్రభుత్వ విప్, జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు,పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుఅన్నారు.

చాకలి ఐలమ్మ 127 జయంతి సందర్భంగా మండల రజక సంఘం అధ్యక్షులు ధర్మరాజుల శంకరయ్య ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి



వేడుకలను సోమవారం మణుగూరులో ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల రజక సంఘం ఆధ్వర్యంలో యూత్ నాయకులు స్థానిక సురక్ష బస్టాండ్ నుండి హనుమాన్ టెంపుల్ వరకు 200 లకు పైగా ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఐలమ్మ జయంతి కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మణుగూరు మండలం లోని హనుమాన్ టెంపుల్ వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ఆమె ప్రతీకగా నిలిచిందన్నారు. ఆమె ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ ఐలమ్మ వర్ధంతిని,జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం పోరాట యోధులను ఎప్పుడూ గౌరవిస్తుందని పేర్కొన్నారు. ఐలమ్మ పోరాటాలకు గుర్తుగా, భవిష్యత్ తరాలకు ఆమె చరిత్రనుతెలియజేసే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో మూడు ఎకరాల విస్తీర్ణంలో ఐదు కోట్ల రూపాయల ఖర్చుతో రాష్ట్ర ప్రభుత్వం స్మారక భవనం నిర్మిస్తుందని, ఐదవ తరగతిలో ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చి ఆమెకు సమచిత గౌరవాన్ని, తెలంగాణ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు.తెలంగాణ తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పి ఎందరికో ఐలమ్మ ఆదర్శంగా నిలిచారనీ పేర్కొన్నారు.వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, అదే స్ఫూర్తితో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. లాండ్రీ షాపులు నిర్వహించుకునే రజకుల కోసం తెలంగాణ ప్రభుత్వం 250 యూనిట్ల



వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.చాకలి ఐలమ్మ జయంతిని ప్రభుత్వ యంత్రాంగం అధికారికంగా నిర్వహించాలని జీవో తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని కొనియాడారు. అంతకుముందు మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు,మండల రజక సంఘం అధ్యక్షులు ధర్మరాజుల శంకరయ్య, ముత్యాలమ్మ నగర్ సర్పంచ్ కొమరం జంపేశ్వరి, జిల్లా ఎంపీటీసీల సంఘం ప్రధాన కార్యదర్శి, కూనవరం ఎంపీటీసీ గూడిపూడి కోటేశ్వర రావు,కుర్రి నాగేశ్వరరావు, బొలిశెట్టి నవీన్,జవీద్ పాషా,మేకల రవి,దాసరి వెంకన్న, మణుగూరు సిఐ ముత్యం రమేష్, ఎస్.ఐ ఇమ్మడి రాజ్ కుమార్, ఐలమ్మ విగ్రహానికిపూలమాలవేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి గాండ్ల సురేష్, మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు సిద్దెల తిరుమల రావు, జిల్లా రజక సంఘం గౌరవ అధ్యక్షులు చిటికెన భాస్కరరావు, దుంపటి వెంకన్న,పుణ్ణం భిక్షపతి, బీసీ సంఘం నాయకులు ముద్దంగుల కృష్ణ, తాళ్లపల్లి యాదగిరి గౌడ్ ,మండల రజక సంఘం యూత్ నాయకులు సిరిమల్లే రఘు, వరిపల్లి విజయ్, సాంబా, ,సునీల్, చామంచుల కృష్ణార్జునరావు,అక్కినేపల్లి సత్యనారాయణ, అయిత రాజుల శేఖర్, సీనియర్ పాత్రికేయులు పిండిగా వెంకట్, మయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బిటిపిఎస్‌లో ఘనంగా

# అమ్మవారి విగ్రహ ప్రతిష్ట..

**ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టిన సి ఈ బిచ్చన్న దంపతులు...**



**మణుగూరు, సెప్టెంబర్26, (విజయం న్యూస్):** భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో శరన్నవరాత్రుల పురస్కరించుకొని సోమవారం కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సీఈ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో సిరిసంపదలతో ముందుకు సాగాలని ఉద్యోగ బాధ్యతల లో ఎటువంటి అలసత్వం లేకుండా కంటికి రెప్పల మన సంస్థను కాపాడాలని కోరారు.

మంగళవారం బతుకమ్మ వేడుకలు, గురువారం అన్నదానం, మరియు 06/10/2022న అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెన్కో అధికారులు కార్మికులు తదితరులు బారి సంఖ్యలో పాల్గొనాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.


విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం

ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.


# ప్రజా పోరాటాలకు స్ఫూర్తి చాకలి ఐలమ్మ

**మేకల మల్లి బాబు యాదవ్**

**కామేపల్లి సెప్టెంబర్ 26 (విజయం న్యూస్):** నిజాం పాలన కాలంలో విసునూరు దేశ్ ముక్ కి వ్యతిరేకంగా హక్కుల కోసం పోరాడి, ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందని జిల్లా డిసిసిబి



డైరెక్టర్, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. సోమవారం పండితాపురం గ్రామంలో చాకలి ఐలమ్మ 126వ జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ సాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలని అన్నారు. చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందని, దోపిడి పీడనలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధురాలని అన్నారు. రజాకార్ల పెత్తందారుల నుండి పది లక్షల ఎకరాలు భూములను హస్తగతం చేసుకుని, దొరల గడీల నుండి తరిమిన వీర వనిత అని అన్నారు. ఈనాటి ప్రతి మహిళ ఆమెను స్ఫూర్తిగా తీసుకొని అన్యాయంపై దుర్మార్గం పై తిరుగుబాటు చేయాల్సిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, అరిపిన్ని అశోక్, చింతల వెంకటేశ్వర్లు, మేకల లక్ష్మీనారాయణ, అల్లిక బక్కయ్య, చిట్టిబాబు, కమలమ్మ, చుక్కమ్మ, వీర కుమారి, లింగయ్య, చిన్న పోయిన సత్యం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**అక్టోబర్ 14 నుండి 18 వరకు విజయవాడలో జాతీయ మహాసభలు**

**సిపిఐ రాష్ట్ర నాయకులు రావులపల్లి రాంప్రసాద్**

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 26(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక కపర్తి భవన్ లో బూర్గంపాడు మండల సిపిఐ పార్టీ కౌన్సిల్ సమావేశం అలవాల సీతారామరెడ్డి అధ్యక్షా జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ వచ్చేనెల 14 నుండి 18 వరకు విజయవాడలో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని మొదటిరోజు జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలించాలని యువకులు, విద్యార్థులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు మరియు పార్టీ ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని ఈ మహాసభలు చాలా ప్రాముఖ్యత తోకూడుకొనిఉందని సిపిఐ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషిచ్చేస్తుందని ఎంతోమంది



మహానుభావులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండాపార్టీ కోసం పేద ప్రజలు కోసం అనేక పోరాటాలు చేసి అమరులైన చరిత్ర సిపిఐకే ఉందని ఆయన అన్నారు. ఈ కౌన్సిల్ సమావేశంలో సిపిఐ జిల్లా సమితిసభ్యులు పేరాల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరావు, సీనియర్ నాయకులు సబ్బం నాగేశ్వరావు, మండల సహాయ కార్యదర్శిలు పాండవుల బిక్షం ,సిద్ధార్థ ,సుబ్బారెడ్డి ,ఏఐటియుసి అధ్యక్షుడు ఎండి సాజిద్, ఏఐవైఎఫ్ నాయకులు జహీర్ ,ప్రజానాట్యమండలి కళాకారులు, మండల కౌన్సిల్ నెంబర్లు,తదితరులు పాల్గొన్నారు.




# అబ్బురపరుస్తున్న బతుకమ్మ సంబురాలు

- జిల్లా వ్యాప్తంగా రెండవ రోజు బతుకమ్మ వేడుకలు
- తొమ్మిది రోజులు పాటు బతుకమ్మ వేడుకున్న నిర్వహించిన ఆడపడుచులు

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 26 (విజయం న్యూస్):** ఖమ్మం జిల్లాలో బతకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.. మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మ వేడుకల్లో హాజరై సంబురం చేస్తున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి పూజలు చేసి మండల కేంద్రం, గ్రామాల్లో సెంటర్లలోకి తీసుకొచ్చి బతుకమ్మ ఆటలాడుతున్నారు. ఈ వేడుకలను రెండవ రోజు సోమవారం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మహిళలు ఘనంగా జరుపుకున్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ బతుకమ్మ వేడుకలు రెండవ రోజున జరుపుకునే బతుకమ్మ వేడుకలను మహిళలంతా ఘనంగా జరుపుకున్నారు. ఖమ్మం నగరంలో ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకల్లో ఖమ్మం నగరం మేయర్ పూలకొల్లు నీరజ, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు ప్రారంభించారు. బతుకమ్మ వేడుకకు హాజరైన వారందరికీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలందరికీ, ఖమ్మం జిల్లా ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. రెండవ రోజున సద్దుల బతుకమ్మ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై గుడి సెంటర్లో, ఊరి సెంటర్లో బతుకమ్మలను ఒక వద్ద పేర్చి బతుకమ్మ పాటలతో, చప్పట్లు కోలాటాలతో సందడి చేశారు. అనంతరం చెరువులలో నిమజ్జనం చేశారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో డీఎంఅండ్ హెచ్వో తనిఖీలు

- ల్యాబ్‌లను తనిఖీ చేసిన అధికారులు

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):** ఖమ్మం జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఆసుపత్రులపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కొరడా జులిపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల



మేరకు సోమవారం పలు ఆసుపత్రులను తనిఖీ చేశారు. తొలుత డీఎంహెచ్ ఓ డాక్టర్ మాలతి, డిప్యూటీ డీఎంహెచ్ డాక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో వైరారోడ్లోని స్వాతి ఆసుపత్రిని తనిఖీ చేశారు. అక్కడ పేషంట్లకు తాలూకు సరైన రికార్డులు నిర్వహించకపోవటాన్ని గుర్తించారు. ఎక్కువ మంది పేషంట్లు వచ్చినా, రికార్డుల్లో తక్కువగా ఉన్నట్లు చూపించి మిగితా వారిని వేరే ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తుండటాన్ని అధికారులు గుర్తించారు. దీంతో ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. అనంతరం అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ను తనిఖీ చేశారు. అక్కడ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా ల్యాబ్ నిర్వహిస్తుండటాన్ని గుర్తించారు. అంతే కాకుండా బయో మెడికల్ వ్యర్థాలు ల్యాబ్లో పేరుకు పోవటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్త శాంపుల్స్ నిల్వ ఉండటంపై యాజమాన్యాన్ని ప్రశ్నించి ల్యాబ్ను సీజ్ చేశారు. అలాగే అదే ప్రాంతంలో అనుమతులు లేకుండా నడుపుతున్న



దంత వైద్యశాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ డాక్టర్ మాలతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రయివేటు ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లను తనిఖీ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా సోమవారం నిర్వహించిన తనిఖీల్లో అనుమతులు లేకుండా నడుపుతున్న వాటిని సీజ్ చేశామన్నారు. ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించకుండా, రోగుల ప్రాణాలతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని ప్రయివేటు ఆసుపత్రుల యాజమన్యాలను హెచ్చరించారు. ఈ తనిఖీల్లో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది హరికృష్ణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్ రాజ్యాంగ విరుద్ధం - సాదు మాల్యాద్రి

**ఖానాపురం హవేలీ, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):** ఖమ్మం నగరం పరిధిలోని ఖానాపురం హవేలీలో బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కమిటీ సమావేశం పడకంటి రాంబాబు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సామాజిక కార్యకర్త సాధు మాల్యాద్రి మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం 103 రాజ్యాంగ సవరణ చట్టం 2019లో తెచ్చిన విషయం అందరికీ తెలిసిందే. వేలాది సంవత్సరాల నుండి వెనుకబడిన సామాజిక అనిచివేతలకు అంటరానితనానికి గురైన ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాకు ఇతర కులాల ప్రజలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ఆ వెనుకబడిన సామాజిక వర్గాలకు ఒక సదుపాయం కల్పించేందుకే రాజ్యాంగంలో రిజర్వేషన్లను పొందుపరచడం జరిగింది. ఈ దేశంలో 6 శాతంగా ఉన్నటువంటి అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం రాజ్యాంగ వ్యతిరేకం ఈ రిజర్వేషన్లు వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో 40 పిటిషన్లు దాఖలయ్యాయి ఈనెల 13వ తారీకు నుండి విచారణ కొనసాగుతోంది సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక సారాన్ని కాపాడాలని వెంటనే అగ్ర కులాల రిజర్వేషన్ల చట్టాన్ని కొట్టివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్, గొర్రెల మేకల సహకార సంఘం డోలు దెబ్బ సంఘం జిల్లా అధ్యక్షులు బారి మల్సూర్ జి సుధాకర్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 26(విజయం న్యూస్):** తెలంగాణ వీరనారి వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను సోమవారం నాగినేని ప్రోలు గ్రామంలోని రజక వీధిలో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి సంఘం నాయకులు మహిళలు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె జయంతిని పురస్కరించుకొని భారీ కేకును కట్ చేశారు ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగిస్తామని ఆమె ఆశయాలను కొనసాగిస్తామని వారి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోచెంచలపు రాములు, ధర్మరాజులలక్ష్మణ, సంతపురి భద్రం, చేంచలపు సీతయ్య, చెంచాలపు సత్తిబాబు, కొండపర్తి కృష్ణ, కొండపల్లి రాంబాబు, వి.సత్యం కె.గణేష్చెంచాలపు శ్రీనివాసరావు రావుల మహాలక్ష్మి,సత్తనపల్లి రమాదేవి ముదిగొండ నరసమ్మ,పుణ్యం ఆదిలక్ష్మి చెంచలపు సీత,నిమ్మల సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.



# ఐటీసీ ఆధ్వర్యంలో హరితహారం

- సి ఎస్ ఆర్ నిధుల నుండి రెండు వేల మొక్కలు
- తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటిన జడ్పిటిసి

**బూర్గంపహాడ్,సెప్టెంబర్ 26(విజయం న్యూస్):** హరితహారంలో భాగంగా ఐటిసి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, తాసిల్దార్ భగవాన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు సోమవారం మొక్కలు నాటారు. ఐటిసి సిఎస్ఆర్ నిధులనుండి 2000 మొక్కలను మండల వ్యాప్తంగా నాటునున్న ఐటీసీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి చెంగల్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యాలమ్మ, సొసైటీ చైర్మన్ బిక్కసాని



శ్రీనివాసరావు, సర్పంచులు సిరిపురపు స్వప్న. ముఖ్య భారతి భూక్య శ్రావణి, సోంపాక నాగమణి ,కొరసా లక్ష్మి,కుంజ చిన్నబ్బాయి, పోతునూరి సూరమ్మ, ఉప సర్పంచ్ ఎడమ కంటి ఝాన్సీ లక్ష్మి, తెరాస మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, తెరాస మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, తెరాస సీనియర్ నాయకులు సాబీర్ పాషా, గాదె నర్సిరెడ్డి, తెరాస బూర్గంపాడు పట్టణ అధ్యక్షులు సో హెల్ప్ బాషా, బొల్లురవి,చుక్కపల్లి బాలాజీ తదితరులు పాల్గొన్నారు

# బసప్ప క్యాంప్‌లో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 26(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామంలో బసప్ప క్యాంపు నందు బసప్ప క్యాంప్ యూత్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ దేవి పంచమ శరన్నవరాత్రి మహోత్సవములు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్దలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు



తొలుత అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా పలువురు మహిళలు పూజా సామాగ్రి చీరలు పట్టుకుని అమ్మవారిని మేల తాళాలు మధ్య ఊరేగింపు చేసుకుంటూ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది విగ్రహ దాతలైన గుగులోతు కిషోర్ వారి తల్లిదండ్రులు వీరాస్వామి విజయలక్ష్మి అమ్మవారి కలశాన్ని భక్తిశ్రద్ధలతో తీసుకువచ్చి కలసిస్తాపన చేశారు వేదమంత్రాలు మధ్య అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. అర్చక స్వామిభక్తులు అందరికీ తీర్థప్రసాదాలు అందజేసి అమ్మవారి ఆశీస్సులు అందజేశారు.

## కల్లూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# వీల్ చైర్, ప్లాస్టిక్ పీటలు వితరణ

**కల్లూరు పట్టణం సెప్టెంబర్ 26(విజయం న్యూస్):** కల్లూరు లయన్స్ క్లబ్ కార్యదర్శి ధారా సురేష్ కుమారుడి సత్యసాయి ఉత్తేజ్ జన్మదినం సందర్భంగా దివ్యాంగునికి వీల్ చైర్,సంతాన వేణుగోపాలస్వామి,సాయిబాబా దేవాలయా లలో వృద్ధులు కూర్చోవడానికి ప్లాస్టిక్ పీటలు సహాయం చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చదవాలి నగేష్, కార్యదర్శి తారా సురేష్,కోశాధికారి గంగుల నారాయణరావు యాదవ్,దారా శ్రీను,మీనాక్షి, లంక అప్పలనాయుడు,ధారా రమేష్,పోపూరి గాంధీ,కొప్పూరి నరసింహారావు,టీచర్ రాము తదితరులు పాల్గొన్నారు.




## పలువురుని పరామర్శించిన బాణోత్ మదన్ లాల్

**వైరా సెప్టెంబర్ 26 (విజయం న్యూస్):** వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్ లాల్ సోమవారం వైరా మున్సిపాలిటీ మరియు వైరా మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురిని మదన్ లాల్ పరామర్శించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో కౌన్సిలర్ ఇమ్మడి రామారావు తల్లి నాగమ్మ మరణించిన వార్త తెలుసుకున్న మదన్ లాల్ అక్కడికి వెళ్లి రామారావును వారి సోదరులను పరామర్శించారు. అనంతరం వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో ఐ న్యూస్ రిపోర్టర్ గద్వాల్ రవీందర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయాలు తెలుసుకొని ఇంటికి వెళ్లి రవి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు . ఇటీవల ఖమ్మం హాస్పిటల్ లో లిఫ్ట్ ప్రమాదంలో వెంపటి



ప్రమీల మరణించిన విషయం తెలుసుకొని గొల్లేనపాడు వెళ్లి ఆమె భర్త వెంపటి రవి కుమారుడు వెంపటి అవినాష్ ను మదన్ లాల్ పరామర్శించి ఓదార్చారు. ఆష్ణగుర్తి గ్రామంలో గుమ్మా కృష్ణయ్య రాధమ్మ దంపతులను మరియు చిత్తారు రామకృష్ణ ను మదన్ లాల్ పరామర్శించారు. అనంతరం పుణ్య పురం గ్రామంలో పలువురు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్, ఆళ్ల వెంకట్రావు, కొత్త వెంకటేశ్వరావు, నల్లబోలు వెంకటరెడ్డి ,మాజీ సర్పంచ్ ఎస్కే సైదా ,నాగయ్య జమాలు ,పాషా ,ఓంకార్ ,కోసురి రామకృష్ణ ,మల్లికార్జున్, కొండలరావు, వెంకటేశ్వర్లు, అయినాల కనకరత్నం, నారపు కిరణ్, హరి ,నల్లమోతు లక్ష్మీనారాయణ ,మూల దుర్గాప్రసాద్, వల్లేపు రాము, తోటకూర వీరబాబు,చంద్రం, మడిపల్లి కృష్ణ,పొసం శ్యామ్ ,వెంపటి చంద్రశేఖర్, జుజ్జూర్ వెంకటనారాయణ ,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# చాకలి ఐలమ్మ 127వ జయంతి

**వైరా, సెప్టెంబర్ 26 (విజయం న్యూస్):** ఈరోజు వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయము నందు తెలంగాణ పోరాట యోధరాలు, వీరవనిత చాకలి ఐలమ్మ 127 జయంతి కార్యక్రమాన్ని శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ఆదేశానుసారంతో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్



హాజరైనారు. వైరా పట్టణ మరియు రూరల్ అధ్యక్షులు దార్న రాజశేఖర్ మరియు బాణాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైరా మున్సిపల్ చైర్ పర్సన్ సూతకాని జైపాల్ మార్కెట్ చైర్మన్ బీడీకే రత్నం ఎంపీపీ వేల్పుల పావని ,జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ జిల్లా దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావ్ వైరా మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ పెట్టపల్లి నాగేశ్వరరావు రాష్ట్ర మిషన్ భగీరథ అధ్యక్షులు మద్దెల రవి చేపల సొసైటీ చైర్మన్ ఎస్కె రహీం వైరా మండల యువజన విభాగం అధ్యక్షులు జవ్వాజి నాగరాజు వైరా పట్టణ నాయకులు మోటాపోతుల సురేష్, ఎదునూరి శ్రీనివాసరావు మరికంటి శివ, చాపల సురేష్ కోదండరామ దేవాలయ చైర్మన్ పోల శ్రీనివాసరావు, గొడ్ల రామారావు ముత్తయ్య, మోదుగు లక్ష్మయ్య గుజ్జర్లపూడి ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరన దుర్గమ్మ

- మండపాల వద్ద పూజలు చేసిన భక్తులు
- నవరాత్రుల పాటు పూజలు చేయనున్న భక్తులు

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):** దసరా ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా జరిగే కనకదుర్గ నవరాత్రి ఉత్సవాలు ఖమ్మం జిల్లాలో సోమవారం ప్రారంభమైయ్యాయి. జిల్లాలోని అన్ని గ్రామాల్లో, వాడవాడల కనకదుర్గమ్మ విగ్రహాలను భక్తులు ప్రతిష్టించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈనెల 26 నుంచి 4 రాత్రి వరకు మండపాల్లో కొలువుదీరిన కనకదుర్గమ్మను 5న కానీ, 6న కానీ నిమజ్జనం చేసే అవకాశం ఉంది. ఈ 9 రోజుల పాటు భక్తి శ్రద్దలతో భక్తులు పూజలు చేయనున్నారు. ఉదయం, సాయంత్రం పూజలు చేసి, రాత్రి మండపాల వద్ద ప్రత్యేకంగా కోలాట కార్యక్రమాలను నిర్వహించనున్నారు. చాలా చోట్ల భక్తులు కనకదుర్గ మాలను దరించారు. 11 రోజుల పాటు ఈ మాల ఉంటుంది. ఇదిలా ఉంటే భక్తులు మండపాలను అనేక అంగులతో తీర్చిదిద్దారు. అద్భుతంగా మండపాలను నిర్మాణం చేసి భక్తి ఉట్టిపడే విధంగా ఏర్పాట్లు చేశారు.



**జమ్మిబండ శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం**

దసరా ఉత్సవాల్లో భాగంగా 41 డివిజన్ లోని జమ్మిబండ పై శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. స్థానిక కార్పొరేటర్ కర్నాటి కృష్ణ మొదటి రోజు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కొత్తూరు జగన్ మోహన్ రావుగారు (ఈ. ఓ. దేవాదాయ శాఖ ),గోలి అనూప్, చిన్ని మధు, బత్తుల బసవ పున్నయ్య , ఎడ్లపల్లి నవీన్ కుమార్, క్రిష్ణ , చంద్రగిరి కిరణ్ కుమార్ , నాగర్జున శ్రీను , చారి (భవానీ కూలర్స్) తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ కి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించకపోతే

# భవిష్యత్తు ఎన్నికలను బహిష్కరిస్తాం

- జేఏసీ కన్వీనర్ కె.వి రమణ
- కరకట్ట నిర్మాణాన్ని స్వాగతిస్తున్నాం
- బూర్గంపహాడ్ కి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాల్సిందే

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 26(విజయం న్యూస్):** నిన్న ఆదివారం జరిగిన నియోజకవర్గంలో తెరాస విస్తృత స్థాయి సమావేశంలో ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణలో గోదావరి నదికి ఇరువైపులా 124 కిలోమీటర్లు పొడవున, 100 అడుగుల ఎత్తుతో కరకట్ట నిర్మించడానికి ఐఐటి రూర్కె, నీటిపారుదల శాఖ బృందంచే తగిన ప్రతిపాదనలుతో కూడిన రూట్ మ్యాప్ తయారు చేయడం జరిగిందని పత్రికలు, ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా వెల్లడించారు. తద్వారా భద్రాచలం,బూర్గంపహాడ్ తదితర ముంపు ప్రాంతాల్లో పోలవరం నిర్మాణంతో బ్యాక్ వాటర్, ప్రకృతి విపత్తుల కారణంగా సంభవించే వరదల ముంపు నుండి రక్షణ వీలవుతుందన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో జేఏసీ కన్వీనర్ కేవీ రమణ మాట్లాడుతూ ఎమ్మెల్యే రేగా కాంతారావు చెప్పినట్లు తెలంగాణలో గోదావరి పరివాహక ప్రాంతంలో గోదావరికి నధికి ఇరువైపులా కరకట్ట నిర్మించడాన్ని స్వాగతిస్తున్నాము. అదేవిధంగా కిన్నెరసాని- గోదావరి నదుల మధ్య ఉన్న లోతట్టు ప్రాంతమే బూర్గంపహాడ్ గ్రామం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో బ్యాక్ వాటర్ ముంపు తీవ్రంగా ఉన్న ప్రాంతం కూడ బూర్గంపహాడ్ పినపాక నియోజకవర్గంలోని భారిపరిశ్రమలు భద్రాద్రి పవర్ ప్లాంట్,బొగ్గు గనులు,హెవీ వాటర్ ప్లాంట్ , ఆసియాఖండంలోనే అతిపెద్దదైన ఐ.టి.సి పి.ఎస్.పి.డి వంటి పరిశ్రమలను,మూడు పంటలు పండే వ్యవసాయ క్షేత్రాలను, అటవీ సంపదను, కాపాడేందుకు ఖచ్చితంగా కరకట నిర్మాణం జరగాల్సిందే అదేవిధంగా ముంపు తీవ్రతను అధికంగా ఎదుర్కొంటున్న. బూర్గంపహాడ్, గొమ్ముూరు, రెడ్డిపాలెం, సారపాక, మోతే, ఇరవెండి, భద్రాచలం తదితర ముంపు గ్రామాలన్నింటికీ కచ్చితంగా 2013 భూ సేకరణ చట్టాన్ని అనుసరించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించాలి అని డిమాండ్ చేశారు. 2014లో తెలంగాణ విభజన చట్టంలో భాగంగా పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యత దానివలన ముంపునకు గురవుతున్న తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్, చత్తీసుగడ్,ఒరిస్సా, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని ముంపు ప్రాంతాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది.తెలంగాణ బడ్జెట్ కి ఎటువంటి నష్టం ఉండదు కాబట్టి తెలంగాణ ప్రభుత్వం గురుతర బాధ్యతను తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి తెలంగాణలోని గోదావరి పరివాహక ప్రాంతంలో గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని




దీనికి స్థానిక ఎమ్మెల్యే జిల్లా విప్ రేగా కాంతారావు చొరవ తీసుకొని పెద్దన్న పాత్రను పోషించి బాధ్యతను భుజాన వేసుకోవాలని విన్నవించుకున్నారు .

ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ కి కోల్పోయిన తెలంగాణ ప్రభుత్వం నేడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ ప్రాంతంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామాల ప్రజలందరూ ముంపు ఘోషను అనుభవిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో జల విద్యుత్తును, సాగునీరు, తాగునీరు,పాడిపంటలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో కళకళలాడుతున్నారు. ఆంధ్ర ప్రాంత వాసులకు మా ప్రాంతాలను,అటవీ సంపదను గిరిజన ప్రాంతాలను మాఆనందాలను మా బాల్య జ్ఞాపకాలను త్యాగం చేస్తున్న మాకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావలసిన బాధ్యత కూడా స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు దేనని తెలియజేశారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో బ్యాక్ వాటర్ కారణంగా తెలంగాణ ప్రాంతం లో ముంపు ప్రాంత వాసులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అనువర్తింప చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేసి భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దామర శ్రీను, గౌరవసభ్యులు వర్తక సంఘం అధ్యక్షులు డాక్టర్ విష్ణువర్ధన్, గూడూరు వెంకన్న, వేతనభట్ల హరిప్రసాద్, రాయల వెంకటేశ్వర్లు, ఎస్కె ఆరిఫ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 127వ జయంతి వేడుకలు..

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 26 (విజయం న్యూస్):** భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం రైతులను, కూలీలను ఏకం చేసి సాయుధ పోరాటం చేసిన బహుజన దిశాలి చాకలి ఐలమ్మ అని బిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్ర కామేష్ అన్నారు. చాకలి ఐలమ్మ 127వ జయంతిని పురస్కరించుకొని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలంలోని రజక కాలనీలో గల ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వీరనారి అని, ఈ వీరమని పేరు లేకుండా సాయుధ పోరాట చరిత్రను ఊహించలేమని, ఎంతోమందికి స్ఫూర్తి నింపి, చైతన్యాన్ని రగిలించిన దిశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కణతల వసంతరావు, బాపనపల్లి సర్వేశ్వరరావు, పోగుల లక్ష్మీనారాయణ, ఐతం రాజుల బీఎస్పి జిల్లా మహిళా కన్వీనర్ వీణ, సట్టు శాంత, తిప్పల పద్మ, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు బాపనపల్లి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఎంపీ నామ విస్తృత పర్యటన

**ఖమ్మం, సెప్టెంబర్ 26:** టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తారని ఎంపీ క్యాంప్ కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా ఎంపీ జిల్లాలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొంది. ఉదయం 10:30 గంటలకు ఖమ్మం ఎన్ఎస్పీ క్యాంప్‌లోని డిపిఆర్ సి సమావేశ మందిరంలో జరిగే దిశ కమిటీ సమావేశంలో పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షిస్తారని తెలిపింది. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ 107 జయంతోత్సవాల్లో పాల్గొంటారని క్యాంప్ తెలిపింది. ఇవి కాకుండా పలు ఇతర కార్యక్రమాల్లో కూడానామ పాల్గొంటారని వివరించింది. పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు ,కార్యకర్తలు అభిమానులు నామ కార్యక్రమాలను విజయవంతం చేయాలని క్యాంప్ కార్యాలయం కోరింది..



# కల్లూరు ఎస్సైగా బలుగూరి కొండలరావు

**కల్లూరు మండలం సెప్టెంబర్ 26(విజయం న్యూస్):** కల్లూరు నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా బలుగూరి కొండలరావు సోమవారం బాధ్యతలు స్వీకరిం



చారు. 2017 బ్యాచ్ కు చెందిన కొండలరావు గతంలో ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి బదిలీపై వచ్చారు.ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు శుభా కాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు కల్లూరు ఎస్సైగా పనిచేసిన వెంకటేష్ ఖమ్మం వన్ టౌన్‌కు బదిలీ అయ్యారు.

# బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన జడ్పిటిసి

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 26(విజయం న్యూస్):** బూర్గంపాడు మండల కేంద్రం లోని తాసిల్దార్ కార్యాలయం లో సోమవారం తాసిల్దార్ భగవాన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన నాటినుండి బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటున్నాం కులమతాలకతీతంగా హిందువులకు దసరా పండుగ నాడు చీరలు పంపిణీ



ముస్లింలకు రంజాన్ సందర్భంగా పేద ముస్లింలకు బట్టలు పంపిణీ క్రిస్మస్ సందర్భంగా పేద క్రిస్టియన్  లకు బట్టలు పంపిణీ చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు ప్రతి మా అరుమూల గ్రామం వరకు ప్రతి ఇంట్లో ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారాలబ్ది చేకూరిందని ఆమె అన్నారు ముఖ్యమంత్రి నుండి కిందిస్థాయి ప్రజా ప్రతినిధి వరకు ఉన్నత స్థాయి అధికారుల నుండి కిందిస్థాయి అధికారుల వరకు  చిత్తశుద్ధితో పనిచేయడం వలన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయని ఆమె అన్నారు అనంతరం మహిళలకు బతుకమ్మ చేతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యాలమ్మ సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, సర్పంచులు సిరిపురపు స్వప్న బుక్య శ్రావణి భూక్య భారతి కొరసా లక్ష్మి పోతునూరి సూరమ్మ కుంజ చిన్నబ్బాయి, ఉపసర్పంచ్ ఎడమ కంటి ఝాన్సీ లక్ష్మి, మండల తెరాస అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఎడంకంటి సుధాకర్ రెడ్డి తెరాస సీనియర్ నాయకులు సాబీర్ పాష, గాదె నర్సిరెడ్డి' దుర్గంపాడు పట్టణ తెరాస అధ్యక్షులు సోహెల్ పాషా బొల్లురవి తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణికి వచ్చే వినతులను సత్వరమే పరిష్కరించాలి

◆ **గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పలువురి వినతులు తీసుకున్న కలెక్టర్**

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):** ప్రజావాణి వినతుల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. స్వీకరించిన వినతులను సంబంధిత శాఖ



అధికారులకు పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ ఫార్వార్డ్ చేశారు. ఈ సందర్భంగా చింతకాని మండలం గ్రామం నుండి ఎం. శంకర్ తమ భూమి విషయమై పాస్ బుక్ లో తగ్గించిన విస్తీర్ణం సరిచేయాలని కోరగా, తహసీల్దార్ పరిశీలించి, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రఘునాథపాలెం మండలం హరియా తాండ నుండి బానోతు తులసి, తన భూమి సర్వే నెం. 674 కు బదులుగా 539/11/2 గా పివోపి పట్టా చేశారని, అట్టి దానిని రద్దు చేసి, 674 గా మార్చి పాస్ బుక్ ఇప్పించుటకు కోరగా, పరిశీలనకై తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం బచ్చాడు తాండ ప్రజలు తమ గ్రామంలో సిసి రోడ్లు, సైడ్ డ్రయినేజీలు, వీధి లైట్ల కోసం కోరగా,జిల్లా పంచాయతీ అధికారిని చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. స్థానిక గాంధీనగర్, అర్కంబావి వీధి నుండి బుద్ద మేరీ డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరుకు కోరగా, పరిశీలనకై ఖమ్మం అర్బన్ తహసీల్దార్ ను ఆదేశించారు. చింతకాని మండలం తిమ్మినేనిపాలెం గ్రామ రైతులు తాము కరంట్ కొరకు డీడీలు కట్టి 2 సంవత్సరాలు అయిననూ, ఇంకా కరంట్ లైన్, ట్రాన్స్ఫార్మర్స్ రాలేదని ఇప్పించగలందులకు కోరగా, విద్యుత్ ఎస్స్ ని వెంటనే చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం రామకృష్ణాపురం నుండి భాగం అనసూర్యమ్మ తన పెన్షను వేరే ఖాతాలో పడుతుందని, తన ఖాతాలో పడే విధంగా చేయాలని కోరగా, డిఆర్డీవో ను వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొనిజర్ల మండలం శాంతినగర్ ఎస్టీ కాలనీకి చెందిన బానోతు నానికి, తన కుమారుడు పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ, గుండెపోటుతో మృతి చెందగా, తన కోడలికి కారుణ్య నియామకం కల్పించినట్లు, తన కోడలు తనను పట్టించుకోవట్లేదని న్యాయానికి కోరగా,జిల్లా పంచాయతీ అధికారిని చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. కొనిజర్ల మండలం నుండి భూక్య వంశీ, తన అక్క కళ్యాణలక్ష్మి చెక్కు ఇప్పించగలందులకు కోరగా, ఆర్డీవోను చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. కల్లూరులోని శాంతినగర్ లో నివాసం ఉంటున్న వైరా మండలం సిరిపురం (కేజీ) గ్రామానికి చెందిన కె. సుజాత తన కుమారుడు కల్లూరులో విద్యుత్ ప్రమాదంలో చనిపోయినట్లు, మరణధృవీకరణ పత్రం కొరకు కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. కూసుమంచి మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన సంద్ర ఉమ తమకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు తమకు ఇప్పించగలందులకు కోరగా, చర్యలకై తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోలో అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం సీసాలు "అడ్డుకున్న బచ్చోడు గ్రామస్తులు"

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 26 (విజయం న్యూస్):** తిరుమలయ పాలెం మండలం బచ్చోడు గ్రామంలో అక్రమంగా వైన్ షాపుల దందా చేస్తున్న ఆటోని నిలిపివేసిన గ్రామస్తులు వివరాల్లోకెళ్తే బచ్చోడు గ్రామంలో మద్యం విక్రయిస్తున్న యజమానులు ఆటోలతో అక్రమ



రవాణా చేస్తూ ఒక్కొక్క బాటిల్ పై ఎంఆర్పి పైన ?15 చొప్పున అదనపు ధర విక్రయిస్తుంటే అదే కాకుండా అమ్ముకునే బెల్ట్ షాపుల వారు మరో 20 రూపాయలు అదనం చేస్తూ ఒక్కొక్క బాటిల్ పై ?35 రూపాయలు చొప్పున అదనపు భారం వేస్తూ గ్రామస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రోజంతా కష్టం చేసి ఇంటికి చేరుకొని కాస్తంత మనశ్శాంతి కోసం మందు తాగాలంటే కొనలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పొలాలలో కూలి పని చేసుకుంటూ కష్టం చేసి ఇంటికొచ్చి 250 కూలీలలో మొత్తం రూపాయలను బెల్ట్ షాపులకి సమర్పించు కోవాల్సి వస్తుందని ఇంటికి వెళ్లి కష్టానికి తగిన భోజనం చేయాలంటే పైసా మిగలట్లేదని ప్రతిరోజు కష్టం చేసే మేము మద్యానికి అలవాటు పడి ఉన్నామని దానిని ఆసరా చేసుకుని వైన్స్ కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకుంటున్నారని తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న వాహనాలపై చర్యలు తీసుకుంటూ ప్రైవేటు వాహనాలలో మద్యం రవాణాను నిలిపివేయాలని పాలేరు డివిజన్ కార్యదర్శి మాగి రాకేష్ అన్నారు వైన్ షాప్ కాంట్రాక్టర్లు ప్రజల నుంచి మద్యం వ్యాపారంతో అధిక రూపాయలను లాక్కుంటున్నారని ఇట్టి విధానాన్ని ఉపసంహరించుకొని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ రేట్ పైనే గ్రామంలో అమ్మాలని గ్రామస్తులు ఎదురు తిరిగి




ఆటోను నిర్బంధించారు ఆటో ఊరిలోకి రావద్దని హెచ్చరించారు గతంలో మేడిపల్లి గ్రామస్తులు మద్యం సరఫరా చేస్తున్న ఆటోను అడ్డుకొని మద్యం బాటిల్లను ధ్వంసం చేసినప్పటికీ కాంట్రాక్టర్లు సిండికేట్ గా మారి సొంత వాహనాలతో గ్రామాలకు సరఫరా చేస్తూ అధిక ధరకు అమ్ముతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు గ్రామ ప్రజలు ఆటోను అడ్డుకొని పోలీస్ శాఖ అధికారులకు సమాచారం అందించారు ఇకమీదట వైన్ షాప్ యజమానులు సొంత వాహనాలలో సరఫరా చేస్తూ అమ్మవద్దని ప్రైవేటు వాహనాలలో గ్రామాలకు పంపిస్తే వాటిని నిర్బంధించి ధ్వంసం చేస్తామని అట్టి వాహనాలపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆందోళనకు దిగారు అనంతరం తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ సమాచారం అందించగా ఎ.ఎస్.ఐ రాఘవయ్య ఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులకు నచ్చజెప్పి మద్యం విక్రయిస్తున్న ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# జీవో 59 అమలుపై అధికారులు క్షేత్రస్థాయి సర్వే చేయాలి

◆ **అధికారులకు సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):** ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య. 59 అమలుపై అధికారుల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక జగ్జీవన్ రామ్ కాలనీ, శ్రీరాంగిరి కాలనీ, రాఘవయ్యనగర్, శ్రీరామచంద్ర నగర్, కొత్తగూడెం కాలనీల్లో పర్యటించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.



దరఖాస్తుదారుల వద్ద నున్న ఆధారాలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రాము, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, అధికారులు తదితరులు ఉన్నారు.



# ఉత్సాహంగా శరన్నవరాత్రులు

**ఏన్కూరు, సెప్టెంబర్ 26(విజయం న్యూస్):** దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు నవరాత్రులను ఎంతో ప్రతిష్టాత్మకంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మండల వ్యాప్తంగా వైభవంగా ప్రారంభ మయ్యాయి. మండల కేంద్రమైన ఏన్కూరులోని కోదండ రామాలయంలో కొలువైన అమ్మవారి విగ్రహాన్ని సోమవారం ఉదయం స్థానిక సాయిబాబా మందిరం నుండి మంగళ వాయిద్యాలతో, కోలాట నృత్యాలతో ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారి విగ్రహాన్ని మండపంలో ప్రతిష్టించారు. అనంతరం వేద పండితులతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ దాత మేడా ధర్మారావు-స్వర్ణలత దంపతులు పీటల మీద కూర్చొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రుల్లో భాగంగా అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించినున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, భక్తులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ స్కూల్‌లో
# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 26(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సారపాక లో గల స్థానిక సారపాక బ్రిలియంట్ హై స్కూల్ & జూనియర్ కాలేజ్ నందు ఉపాధ్యాయులు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి పలు రకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి ప్రకృతి పాటలతో నృత్యాలతో తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల



చైర్మన్ బి ఎన్ ఆర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయినటువంటి బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా మన తెలంగాణ ఆడపడుచులే కాక ప్రపంచ నలుమూలలలో బతుకమ్మ సంబరాలను సాంప్రదాయకంగా నిర్వహిస్తున్నారు. బతుకమ్మ అంటే అమ్మవారిని పూల రూపంలో ఆవాహన చేసి ఆరాధించే పండుగ. తొమ్మిది రోజులు పాటు ఊరు వాడ ఈ బతుకమ్మ సంబరాలను ఆడపడుచులు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ఎంతో ఉత్సాహంతో ఈ పండుగ సంబరాలను జరుపుకుంటారు మున్ముందు బతుకమ్మ అంటే తెలంగాణ,తెలంగాణ అంటే బతుకమ్మ పండుగగా గుర్తించబడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్,హెడ్ మిస్సెస్ స్వర్ణకుమారి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయంలో
# ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

**ఖమ్మం కార్పోరేషన్, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం నందు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చిట్యాల.ఐలమ్మ 127 వ జయంతి (సెప్టెంబర్ 26) సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు జయంతి వేడుకలలో భాగంగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ చిట్యాల. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీక చిట్యాల. ఐలమ్మ అని అన్నారు. చిట్యాల. ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి



వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిర్ణయించారని అన్నారు. చిట్యాల. ఐలమ్మ తెలంగాణ బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాతగా పేర్కొన్నారు. సాయుధ పోరాటాన్ని నడిపిన వీర వనిత అన్నారు. రజాకార్లను ఎదిరించి ఎందరో రైతులను పోరాట బాట పట్టించిన వీరనారి చిట్యాల. ఐలమ్మ అన్నారు. వీరనారి ఐలమ్మ గారి స్ఫూర్తితో మహిళలందరూ ధైర్యంగా ముందుకు సాగాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఉప మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, సహాయ కమిషనర్ మల్లీశ్వరి, 45వ డివిజన్ కార్పొరేటర్ బుడీగం శ్రీనివాస్, మేనేజర్ విజయానంద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సమ్మెకు మద్దతు పలికిన గోదావరి లోయ బొగ్గు గాని సంఘం

**18వ రోజు చేరిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె.**

**సమ్మెకు గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం మద్దతు సతీసమేతంగా దీక్షలో కూర్చున్న నేత.**

**మణుగూరు రూరల్ సెప్టెంబర్ 26(విజయం న్యూస్):** వర్షించే మేఘాలు అవి ఎండిపోతున్న పంట పొలాలపై వర్షిస్తేనే ఆ మేఘనీకి ఒక సార్ధకత ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం కూడా చాలీచాలని జీతాలతో బ్రతుకు బండి లాగుతున్న కాంటాక్ట్ కార్మికుల జీతభత్యాలు పెరిగితేనే సింగరేణి లాభాల పంటకు సార్ధకత ఏర్పడుతుందని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎస్ డి నాసర్ పాషా అన్నారు. వేతన పెంపు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాల డిమాండ్ తో జేఏసీ పిలుపు మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంటాక్ట్ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె సోమవారం నాటికి 18 రోజులకు చేరుకుంది. కూనవరం రైల్వే గేట్ సమీపంలో జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె దీక్ష శిబిరం వద్దకు ఏరియా కు చెందిన అన్ని విభాగాల కాంటాక్ట్ కార్మికులు ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ లు ఓబి వర్కర్లు పెద్ద ఎత్తున శిబిరం వద్దకు చేరుకున్నారు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి నా సర్ పాషా తన సతీమణి జమీలా బేగంతో సహా దీక్షలో కూర్చున్నారు .జేఏసీ నాయకులు పూలమాలవేసి దీక్షను లాంచనంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన కాంటాక్ట్ కార్మికులనుద్దేశించి మాట్లాడారు, గత 22 సంవత్సరాలుగా తను కాంట్రాక్ట్ కార్మికుల క్షేత్రస్థాయి సమస్యలపై అధ్యయనం చేశానని చిరు జీతాలతో కాంటాక్ట్ కార్మికుల బ్రతుకులు దుర్భరంగా ఉన్నాయన్నారు. ఆకాశానంటు తున్న నిత్యవసర వస్తువుల ధరలతో నిత్యం వారు వారి కుటుంబ సభ్యులు అల్లాడుతున్నారని కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఏనాటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ మొర ఆలకిస్తుందని తమ జీతభత్యాలు పెరిగి తమ బ్రతుకులు బాగుపడుతాయని ఆశిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం గానీ సింగరేణి యాజమాన్యం కానీ వారి జీతాల పెంపు విషయంలో కానీ ఇతర దీర్ఘకాలిక డిమాండ్ల పరిష్కార విషయంలో కానీ స్పందించక పోవడం తనని ఆవేదనకు గురి చేసిందని ఆయన వాపోయారు, జేఏసీ డిమాండు అమలు చేస్తే సింగరేణి పై నెలకు మూడు కోట్ల రూపాయల భారం పడుతుందని అధికారులు ఆలోచిస్తున్నారని అంతకుమించి భారాన్ని కాంట్రాక్ట్ కార్మికులు మోస్తున్నారని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం గమనించాలని ఆయన కోరారు. కాంటాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్ కు ఐ ఎఫ్ టి యు మద్దతు ఎప్పుడు ఉంటుందని ముందుండి కొట్లాడుతుందని ఆయన కాంటాక్ట్ కార్మికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఆయన చేసిన అధ్యయనం నివేదికను ఈ సభలో చదివి వినిపించారు, ఎన్ని కష్టాలు ఎదురైనా గత 18 రోజులుగా సమ్మెలో పాల్గొంటున్న కాంటాక్ట్ కార్మికుల ఐక్యతను జేఏసీ దార్శనికతను శిబిరం ఏర్పాటు సహపంక్తి భోజనాల నిర్వహణకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించిన దాతలకు అఖిలపక్ష కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ




నాయకులు ధన్యవాదాలు తెలిపారు, సోమవారం నాడు భోజనాలు ఏర్పాటుచేసిన మణుగూరు ప్రముఖ సామాజిక సంఘ సేవకులు బుద్ధరాజు నవీన్ బాబుకు జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు, మణుగూరు ప్రాంత జానపద రచయిత గాయకుడు రామకృష్ణ బృందం పాడిన పాటలు అందర్నీ ఆలోచింపజేశాయి, ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, గద్దల శ్రీనివాసరావు, అక్కి నరసింహారావు, గౌని నాగేశ్వరరావు, ఎండి గౌస్, పొదిల వీరభద్రం, అంగోత్ మంగీలాల్, సంతోష్,ఉప్పు తల నరసింహారావు, వి జానయ్య, బత్తుల లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, సంజీవరావు, సాగర్, మాలోత్ రవి, సమ్మయ్య, ప్రవీణ్ ,అమృతం, స్టోర్ వెంకటేశ్వర్లు, సాంబ, శ్రీనివాస్, జలీల్ పాషా, మోహన్ రావు, లింగరాజు, కోడి రామకృష్ణ, రామారావు, సంపత్, కస్నా, రాంబాబు, సునావత్ మంగ ,ఇమామ్ బి, సీత ,ముత్తమ్మ ,రమణ ,నర్సిరత్నం,శైలజ, రుక్మిణి, నాగమణి, లావణ్య, నర్సక్క ఆదిలక్ష్మి, సరోజిని, ఎల్లమ్మ, ఎర్రమ్మ, పరదేశి కళావతి, రమా, సింగరేణి రైల్వే ,సివిల్ ,సి ఎస్ పి, పీకే ఓసి, మణుగూరు ఓసి, ఎస్ టి పి, ప్రైవేటు వైద్య సిబ్బంది, జిఎం కార్యాలయం, విటిసి, స్టోర్, ఏరియావర్క్ షాప్, రోడ్స్ క్లీనింగ్, గోదావరి పైప్ లైన్, ఏజెంట్ ఆఫీస్, ట్రాక్ క్లీనింగ్, షెల్ పికింగ్, మొబైల్ క్రషర్స్, ఓబి వర్కర్స్, ఉద్యానవనాలు, పారిశుద్ధ్యం, సులబ్ కర్మచారి, గెస్ట్ హౌస్, సెక్యూరిటీ గార్డ్ లు వాషింగ్ ,సిల్ట్ కోల్ ట్రాన్స్ పోర్ట్ ఇలా అన్ని విభాగాలకు చెందిన సుమారు 600 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఈరోజు దీక్షా శిబిరాన్ని సందర్శించారు. ఆర్ ఎల్ సి సమక్షంలో సింగరేణి యాజమాన్యానికి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీకి చర్చల నేపథ్యంలో అందరిలో ఉత్కంఠ నెలకొంది.

# తెలంగాణలో రాహుల్ గాంధీ పర్యటనను జయప్రదం చేయండి

- **కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్**

**ఖమ్మంప్రతినిధి, సెప్టెంబర్ 26(విజయంన్యూస్):** అతి త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలోకి వస్తున్నేఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్ గాంధీ పాదయాత్రకు ఖమ్మం జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో భారీగా తరలిరావాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనములో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన సిటి, బ్లాక్, మండల,పట్టణ, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. రాహుల్ గాంధీ ప్రతిష్ఠాత్మకంగా చేస్తున్న భారత్ జోడో పాదయాత్ర అక్టోబర్ 20 వ తేదీ తరువాత మన తెలంగాణ రాష్ట్రములో ప్రవేశిస్తున్న సందర్భంగా సర్వ సభ్య సమావేశము నిర్వహించనైనది.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు,జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా యువజన అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా యస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, మధిర ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా, మధిర బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



కన్నెబోయిన గోపి యాదవ్, వైరా ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సున్నా కృష్ణయ్య, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్ళెం వెంకటరెడ్డి, ముదిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్, బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, కారేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్,కూసుమంచి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మట్టె గురవయ్య, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాళోత్ మంగీలాల్ నాయక్, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు గారు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 127వ జయంతి

**ఏన్కూరు, సెప్టెంబర్ 26(విజయం న్యూస్):** తెలంగాణ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ 127వ జయంతిని సోమవారం మండల కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం మండలానికి చెందిన ఏడుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రైతుబంధు కన్వీనర్ మేడా ధర్మారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా లాలు, ఉపాధ్యక్షుడు పూర్ణకంటి మైసారావు, సాయిని నాగయ్య, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమల శివకుమార్, కట్ట సత్యనారాయణ, జెర్రిపోతుల సుందర్ రావు, బొల్లెపోగు నరసింహారావు, పఠాన్ మజీద్ ఖాన్, సెబాస్టిన్, ప్రసాద్, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

